## జిల్లా కలెక్టర్ ఆదేశాలు రైస్ మిల్లర్లు సెప్టెంబర్ 12 లోగా
## సీఎంఆర్ టార్గెట్ పూర్తి చేయాలి




సూర్యాపేట:రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన 2024-25 ఖరీఫ్ సీఎంఆర్ టార్గెట్‌ను సెప్టెంబర్ 12 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబుతో కలిసి పౌరసరఫరాల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ చెల్లింపుకు సెప్టెంబర్ 12ను చివరి తేదీగా నిర్ణయించిందని గుర్తుచేశారు. కాబట్టి రైస్ మిల్లర్లు నిర్దేశిత కాలవ్యవధిలోనే లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు.మిల్లర్లు సమయానికి సీఎంఆర్ పూర్తి చేసేలా డిప్యూటీ తాసిల్దారులు, ఆర్ ఐలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఖరీఫ్ సీఎంఆర్‌ను పూర్తి చేసి రాష్ట్రస్థాయిలో ముందుండి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ రాము, సహాయ పౌరసరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, ఏ ఎం బెనర్జీ, డీటీలు, ఆర్ ఐలు తదితరులుపాల్గొన్నారు.

## జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదు
## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట:జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరతలేదని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఏఓ శ్రీధర్ రెడ్డి, డీసీఓ పద్మతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, మండల విస్తరణ అధికారులు, కోఆపరేటివ్ డివిజనల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యూరియా సరఫరా పై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రస్తుతం జిల్లాలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని,రాబోయే 2-3 రోజుల్లో మరో 1000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని తెలిపారు.ఇప్పటివరకు ఈ నెలలో 29,000 మెట్రిక్ టన్నుల అవసరానికి బదులుగా 31,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయ్యిందని, కాబట్టి రైతులు ఎవ్వరూ ముందస్తుగా కొనుగోలు చేయవద్దని ఆయన సూచించారు.అదనంగా, జిల్లాలో 5,600 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉందని, ఇది సంప్రదాయ యూరియాకు సమర్థవంతమైన ప్రత్యామ్నాయం అవుతుందని, అన్ని రకాల పురుగుమందుల్లో కలిపి పిచికారి చేయవచ్చని కలెక్టర్ వివరించారు.అధికారులు నిరంతరం సొసైటీలలో, ఎరువుల దుకాణాలలో యూరియా సరఫరాను పర్యవేక్షించాలని కలెక్టర్ఆదేశించారు.

## బోధనాభ్యాసన మేళాతో బోధన సులభతరం
## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



చివ్వెంల:ప్రాథమిక స్థాయిలో బోధనను మరింత సులభతరం చేసేందుకు బోధనాభ్యాసన మేళాలు ఎంతో ఉపయోగకరమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం చివ్వెంల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనాభ్యాసన ప్రదర్శనను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా 37 పాఠశాలల ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, బోధన పరికరాలపై ఆసక్తిగా తెలుసుకున్నారు. సృజనాత్మకంగా ప్రదర్శించిన ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రశంసించారు.తదుపరి మండల విద్యాధికారి కళారాణి మాట్లాడుతూ చివ్వెంల మండలంలోని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 37 ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారని తెలిపారు. వీరిలో 4 సబ్జెక్టుల నుండి 10 ఉత్తమ ఉపకరణాలను ఎంపిక చేసి జిల్లా స్థాయి ప్రదర్శనకు పంపనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో ప్రకాశ్ రావు, ఎంఈఓ కళారాణి, ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన
## శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26ఆగస్టునారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపలిటి కార్యాలయంలో ఈరోజు ఖేడ్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన వారికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని రక్షించడానికి ఎంతో తోడ్పడిన వాళ్లమవుతామని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని రక్షించాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సూచించారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,యాదవ రెడ్డి మాజీ సర్పంచ్, హనుమాన్లు,రామకృష్ణ మాజీ కౌన్సిలర్లు,గోపి సెట్ తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు

## సంగారెడ్డిలో బంగారం దుకాణాల భద్రత పెంపు చర్యలు
## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి, ఆగస్టు 26 (సందేశం టైమ్స్ ప్రతినిధి):సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బంగారం దుకాణాలలో భద్రతను మరింత బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ఈరోజు (26.08.2025) జిల్లా పోలీసు కార్యాలయంలో సుమారు 150 మంది బంగారం దుకాణదారులతో భద్రతా సమావేశం నిర్వహించారు.ఎస్పీ మాట్లాడుతూ ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు, వాల్ సెన్సార్లు, అలారమ్ వ్యవస్థలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని,లైసెన్స్ ఆయుధాలు కలిగిన సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు.అలాగే అపరిచిత లేదా అనుమానాస్పద వ్యక్తుల నుండి బంగారం కొనుగోలు చేయరాదని, దొంగసొత్తు ఆనవాళ్లు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దుకాణ భద్రతతో పాటు ఆర్థిక లావాదేవీల భద్రతపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని దుకాణదారులను హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లను దుకాణదారులు వద్ద ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్100 ద్వారా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.జిల్లాలో నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని, భద్రతా చర్యలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, పటాన్‌చెరువు డీఎస్పీ ప్రభాకర్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గోల్డ్ షాపుల యజమానులు, గోల్డ్‌స్మిత్‌లుహాజరయ్యారు.

## సూర్యాపేటలో ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను
## వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశాలు



సూర్యాపేట :జిల్లాలో ఈడబ్ల్యుఐడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ తన కార్యాలయంలో ఈడబ్ల్యుఐడీసీ అధికారులు, ఇంజనీరింగ్ విభాగంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్నగర్‌లో ?13 కోట్లు వ్యయంతో ఐటీఐ కళాశాల భవనం, ?5.65 కోట్లు వ్యయంతో డిగ్రీ కళాశాల, ?7.25 కోట్లు వ్యయంతో జూనియర్ కళాశాల భవనం నిర్మాణ పనులు స్లాబ్ దశలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.అదేవిధంగా ?25 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం టెండర్ దశలో ఉందని, ?600 కోట్లతో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి అని ఈడబ్ల్యుఐడీసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ కుమార్ వివరించారు. భవిత కేంద్రాలు, కేజీబీవీ పాఠశాలలు, జూనియర్ కళాశాల భవనాల మరమ్మతు పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ, "అన్ని నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి. భవిత కేంద్రాలు, కేజీబీవీలు, జూనియర్ కళాశాలలకు సంబంధించిన చిన్నచిన్న పనులు రెండు నుంచి మూడు నెలల్లో పూర్తవ్వాలి" అని అధికారులనుఆదేశించారు.

